

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV — STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 06 | సంచిక 336 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 02, నవంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగుళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఘోరం!









డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



## స్థానిక వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట

## ఏకాదశితో భారీగా తరలివచ్చిన భక్తులు

## 9మంది మృతి..పలువురికి గాయాలు

## క్షతగాత్రలను ఆస్పత్రికి తరలించి చికిత్స

## ఘటనపై తీవర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

## కాశీబుగ్గకు చేరుకున్న మంత్రి అచ్చన్నాయుడు

**శ్రీకాకుళం,నవంబర్1(జై భీమ్ న్యూస్):** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఘోరం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు మృతి చెందారు. కార్తీక మాసం ఏకాదశి శనివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. ఈ సమయంలో అకస్మాత్తుగా జనసందోహం పెరగడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ తొక్కిసలాటలో పలువురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో ఆలయ పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతుంది. పోలీసులు సంఘటన జరిగిన ఆలయానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉందా అనే దానిపై కూడా దర్యాప్తు కొనసాగుతుంది. ఈ తొక్కిసలాట ఘటనపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరా తీశారు. అయితే, తిరుమలలో దర్శనం కాలేదని

- మిగతా 7లో..

## ఎన్డీఏవి విభజన రాజకీయాలు

సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లింపు

ఎన్నికల ప్రచారంలో ప్రియాంక విమర్శలు



7



## తొక్కిసలాట ఘటనపై పవన్ దిగ్భ్రాంతి

7

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

## మొంథా తుఫాన్ ప్రభావంపై సి.ఎస్ సమీక్ష

7



జిల్లాల కలెక్టర్లకు అత్యవసర ఆదేశాలు

## పెట్రేగిపోతున్న కామాంధులు

పారిశుధ్యకార్మికురాలిపై అత్యాచారం

బాలికపై సామూహిక అత్యాచారం

2

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

కెనడా, ఫ్రాన్స్ ప్రతినిధులకు సీఎం వినతి

6





## రాయ్‌పూర్ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రిని సందర్శించిన మోడీ

**రాయ్‌పూర్,నవంబర్ 1(జై భీమ్ న్యూస్):**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పూర్ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రిని శనివారం ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. బిల్ కౌంటర్ ఊసేలేని ఆస్పత్రులుగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రులలో ఒకటైన ఆసుపత్రి ఇది. ఈ సందర్భంగా చిన్నపిల్లల గుండె సంబంధ శస్త్రచికిత్సలకు ప్రత్యేకమైన ఈ ఆస్పత్రిలో ఆపరేషన్లు పూర్తయి ఆరోగ్యంగా ఉన్న చిన్నారులతో పీఎం సమావేశమయ్యారు. తొలుత ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధానిని వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్ వ్యవస్థాపకులు సద్గురు మధుసూదన్ సాయి ఆహ్వానం పలికారు. అనంతరం సత్యసాయి ఆస్పత్రుల ఛైర్మన్ శ్రీనివాసన్ ప్రధానికి సత్యసాయి చిత్ర పటాన్ని అందజేశారు. ముందుగా ప్రధాని భగవాన్ సత్యసాయి బాబా విగ్రహానికి మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం చికిత్స పొందిన చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు. వారి ప్రశ్నలకు ఓపిగ్గా సమధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్రికెటర్, సత్య సాయి సంజీవనీ హాస్పటల్స్ ట్రస్టుల్లో ఒకరైన సునీల్ గవాస్కర్ పాల్గొన్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# షాద్‌నగర్ పారిశుద్ధ్యంలో ఆధునికత వైపు మరో అడుగు

**షాద్‌నగర్ మున్సిపాలిటీలో కొత్త యాంత్రిక వాహన సేవలు ప్రారంభం**

**రూ.55 లక్షలతో జెట్టింగ్, స్వీపింగ్ వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**హైద్రాబాద్, జై భీమ్ న్యూస్**

పట్టణ పారిశుద్ధ్య వ్యవస్థలో నూతన ఒరవడిని సృష్టిస్తూ, శుభ్రతా కార్యక్రమాల్లో ఆధునిక పద్ధతులను అమలు చేయడమే లక్ష్యంగా మున్సిపాలిటీలో కొత్త యాంత్రిక వాహనాలను ప్రారంభించారు. శనివారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ రూ.55 లక్షల వ్యయంతో సిద్ధమైన జెట్టింగ్ వాహనం (డ్రైనేజ్ పైపుల శుభ్రత కోసం) మరియు స్వీపింగ్ వాహనం (పట్టణ వీధుల శుభ్రత కోసం)లను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి, వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కే. చెన్నయ్య, ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు పురోహితుడు రవి శర్మ వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్గా మార్చడం ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం. ఇందుకోసం ఎలాంటి ఖర్చుకూ వెనకాడకుండా ఆధునిక వాహనాలు, యంత్ర సామగ్రి అందుబాటులోకి తీసుకొస్తున్నాం. మానవ శ్రమపై ఆధారపడకుండా యంత్రాల ద్వారా పనులు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. జెట్టింగ్ వాహనం ద్వారా డ్రైనేజీ లైన్లు నిరంతర శుభ్రతతో సాఫీగా పనిచేస్తాయని, స్వీపింగ్ వాహనం ద్వారా ప్రధాన రహదారులు శుభ్రంగా, పరిశుభ్రంగా ఉంటాయని చెప్పారు. త్వరలోనే మరిన్ని అవసరమైన వాహనాలు మున్సిపాలిటీకి కేటాయించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి మాట్లాడుతూ ౹ పట్టణ పారిశుద్ధ్యానికి ఆధునిక వాహనాల సమకూర్పు ద్వారా సిబ్బందికి ఇబ్బంది లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతాం అని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ నేత కృష్ణారెడ్డి, చెన్నయ్య, సయ్యద్ ఖదీర్, ముబారక్ అలీఖాన్, కొప్పుల ప్రవీణ్, నలముని శ్రీధర్, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, గడ్డమీది రమేష్, లింగారెడ్డిగూడెం అశోక్, నడికూడ యాదగిరి యాదవ్, ఆర్.ఎన్. రాజు, దిలీప్, న్యాయవాది గోదా మాధవులు, నిరటి వాసు, రవి, వీర్లపల్లి అన్వర్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావంపై సి.ఎస్ సమీక్ష

**జిల్లాల కలెక్టర్లకు అత్యవసర ఆదేశాలు**

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు,ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలు,వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి తక్షణమే ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా సి.ఎస్ నేడు ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్,వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**24 జిల్లాలు తుఫాన్ ప్రభావితమయ్యాయని సి.ఎస్ వెల్లడి**

రాష్ట్రంలో దాదాపు 24 జిల్లాలు మొంథా తుఫాన్ ప్రభావితమయ్యాయని, పంటలు,రహదారులు,నీటి వనరులు,పశువులు,ప్రాణ నష్టాలతో పాటు మౌలిక సదుపాయాల నష్టాన్ని అంచనా వేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నష్టపరిహారం అందించేందుకు సోమవారం లోపు పూర్తి వివరాలు పంపాలని సి.ఎస్ స్పష్టం చేశారు.

**ఆకస్మిక వర్షాలకు ముందస్తు ప్రణాళికలు అవసరం**

ఇటీవలి కాలంలో ఎలాంటి హెచ్చరికలు లేకుండానే 25–30 సెంటీమీటర్ల భారీ వర్షపాతం నమోదవుతోందని ఆయన తెలిపారు. "ఇలాంటి పరిస్థితుల్లో అత్యవసర చర్యలకు జిల్లాల వారీగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి" అని సూచించారు. తాత్కాలిక పునరుద్ధరణ పనులు ముమ్మరం తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ లైన్లు,నీటి వనరుల పునరుద్ధరణ పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. అలాగే అంగన్వాడీ భవనాలు, పాఠశాలలు ధ్వంసమైన చోట్ల వెంటనే నిధులు విడుదల చేస్తున్నట్లు సి.ఎస్ పేర్కొన్నారు.

**శాశ్వత పరిష్కార దిశగా చర్యలు..**

తరచూ ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి,శాశ్వత పరిష్కార దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. "ఎక్కడా అలసత్వం లేకుండా పునరావాస చర్యలు వేగవంతం చేయాలి" అని ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు సూచించారు.

# బోడుప్పల్ యువత తరపున డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు

**కొలిపాక అమన్ రాజీవ్ రేవంత్ రెడ్డి యువ సైన్యం కార్యదర్శి**

**బోడుప్పల్ (మేడ్చల్ జిల్లా)**





TELANGANA BACKWARD CLASSES COOPERATIVE FINANCE CORPORATION LTD.,HYDERABAD

B.BALA MAYA DEVI, I.A.S.
MANAGING DIRECTOR (FAC)

6th Floor, D.S.S. Bhavan,
Masab Tank, Hyderabad-500 028.
Telangana, INDIA.
Ph: 23399094, 23319313

Memo.No. 2031/C/CMO/VIPs/Vol-IV/2019 Date: 02.07.2024

Sub:- TGBCCFCL, Hyd -Requesting for financial assistance of Rs.10 lakhs to Sri Kolipaka Arun Rajiv, Bellampalli, Mancherial Dist – Reg.

Ref:- End. No.5634/GEN-GP/2024, of Chief Minister's Office (CMO) Dt.21.06.2024

-- 0 --

The attention of the DBCDO, Mancherial District, is invited to the reference cited, wherein the Chief Minister's Office (CMO) has forwarded the representation of Sri Kolipaka Arun Rajiv(Ph. No.9052255475) Caste –Padmashali(BC-B), in which he has requested to provide financial assistance for Rs.10.00 Lakh in form of subsidy to establish the shop of CC TV Accessories at Bellampalli, Mancherial.

In view of the above, it is to inform that, the applicant has not applied for the Economic support scheme under BC Corporation through online in OBMMS portal. Hence the applicant is suggested to apply through online whenever new applications are invited by the Government as per eligibility and guidelines.

A copy of the reference cited is herewith enclosed for information.

Managing Director

Encl:- As above

To,
The DBCDOs,
Mancherial Dist.

Copy to Sri Kolipaka Arun Rajiv, H. No. 9-2-28, Contractor Basti, Bellampally,Mancherial District.

Copy submitted to the CSD, Chief Minister Office, Govt. of Telangana, Secretariat, Hyd for information.

తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల కోసం ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించినందుకు రేవంత్ యువ సైన్యం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్ఫూర్తితో, రాజీవ్ యువ వికాసంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుదారులందరికీ వెంటనే ఋణాలు మంజూరు చేయాలని, ముఖ్యంగా బీసీ నిరుద్యోగ యువతకు రాపిడో ద్విచక్ర వాహనాలు అందించి ఉపాధి కల్పించాలని కోరారు. బోడుప్పల్‌కు చెందిన కొలిపాక అమన్ (రాజీవ్ యువ వికాసం దరఖాస్తు నంబర్ 20240267183) రాజీవ్ యువ వికాసం ద్వారా రూ.2,11,765 విలువైన రాపిడో ద్విచక్ర వాహనం సబ్సిడీతో మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు 2024 జూలై 2న బిసి కార్పొరేషన్ ఎండీకు సిఎం ఆదేశాలపై లేఖ పంపించారని తెలిపారు. జూన్ 2025లో ఇచ్చిన హామీ ప్రకారం యువతకు ఋణాలు మంజూరు చేయాలని కోరుతూ, బోడుప్పల్ ప్రాంత బీసీ నిరుద్యోగ యువత తరపున సిఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకి విజ్ఞప్తి చేశారు.

# దొంగను అరెస్టు చేసిన కే.యూ.సి పోలీసులు

**బెట్టింగ్‌లకు బానిసై వరుస దొంగతనాలకు పాల్పడిన యువకుడు అరెస్ట్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**




హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలకు తెరదించుతూ పోలీసులు ఒక నిందితుడిని అరెస్టు చేశారు. దొంగ వద్ద నుంచి రూ.6 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు మరియు నగదును స్వాధీనం చేసుకున్నారు. సీఐ సుంకరి రవికుమార్ వివరాల ప్రకారం, నిందితుడు సెండే అరుణ్ కుమార్ (25), తండ్రి పేరు రామయ్య, కులం బారే (తోటమాలి), వృత్తి విద్యార్థి, చిరునామా: ఇల్లు నం. 6-77, తేజిగూడ, వాంకిడి మండలం, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా. అరుణ్ కుమార్ 2022లో స్థానిక డిగ్రీ కళాశాల నుండి బి.ఎస్.సి (బి.జడ్.సి) పూర్తి చేసి, 2024లో ఉద్యోగాల కోసం హనుమకొండకు వచ్చి రూం తీసుకుని ఉంటూ చదువుకుంటున్నాడు. ఈ క్రమంలో ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసై అప్పుల్లో కూరుకుపోయాడు. అప్పులను తీర్చుకోవడానికి దొంగతనాలకు పాల్పడ్డాడు. గోపాలపూర్, భీమారం ప్రాంతాల్లో తాళం వేసిన ఇళ్లను గుర్తించి, రాత్రివేళల్లో తాళాలు పగలగొట్టి చోరీలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. విచారణలో నిందితుడు మొత్తం 10 దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నాడు. ఒక కేసులోనే పోలీసులు 40 గ్రాముల బంగారు ఆభరణాలు, 50 గ్రాముల వెండి ఆభరణాలు, రూ.56,400 నగదు ౹ మొత్తం రూ.6,00,000 విలువైన వస్తువులు రికవరీ చేశారు. సీఐ రవికుమార్ మాట్లాడుతూ – ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లేటప్పుడు పక్కవారికి లేదా స్థానిక పోలీసులకు తప్పనిసరిగా తెలియజేయాలి. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇలాంటి ఘటనలను నివారించవచ్చు అని సూచించారు. ఈ కేసు ఛేదనలో కే.యూ.సి ఎస్‌ఐలు పి. శ్రీకాంత్, కే. నవీన్‌కుమార్, క్రైమ్ సిబ్బంది అహ్మద్ పాషా, రాజశేఖర్, జితేందర్, అలాగే సీ.సీ.ఎస్ వరంగల్ సిబ్బంది టి. మధు, బి. చందు ముఖ్య పాత్ర పోషించారు. వీరందరినీ సీఐ రవికుమార్ అభినందించారు.

# వరంగల్ నగరంలో కలెక్టర్ సత్య శారద పర్యటన

**వర్ష నష్టంపై సమీక్ష**



**వరంగల్ (జై భీమ్ న్యూస్)**

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వరంగల్ నగరంలోని పలు ప్రాంతాలు నీట మునిగిపోయాయి.గృహాలు, ఆస్తులు నష్టపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఎన్టీఆర్ నగర్,బృందావన్ కాలనీ ప్రాంతాల్లో పర్యటించారు. కలెక్టర్ ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. నష్టం వివరాలు సేకరిస్తున్న ఎన్యుమరేటర్లు పని తీరును పరిశీలిస్తూ,ప్రతి గృహ నష్టం ౹ పూర్తిగా గానీ, పాక్షికంగా గానీ ౹ ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. "ప్రజలకు తక్షణ సహాయం అందించడంలో నిర్లక్ష్యం అస్సలు ఉండకూడదు" అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆమె సంబంధిత శాఖల అధికారులను పునరావాసం, పరిశుభ్రత కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీకాంత్, రెవెన్యూ అధికారులు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ గ్రామీణ ఉత్పత్తుల ప్రోత్సాహానికి నూతన ఆరంభం

**జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.**

**జై భీమ్ న్యూస్ (హనుమకొండ)**



ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే దిశగా, సేంద్రియ వ్యవసాయం, చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు శనివారం రోజున పబ్లిక్ గార్డెన్స్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళ వేదికలో ఏర్పాటు చేసిన జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ ఉత్పత్తుల వినియోగం మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గ్రామీణ రైతులు ఉత్పత్తి చేసే ఆర్గానిక్ ఆహార పదార్థాలు, నేటి మారుతున్న మోడరన్ ఫుడ్ కంటే ఎంతో మెరుగైనవి అన్నారు.ఈ సంత ద్వారా స్థానిక రైతులకు కొత్త మార్కెట్ అవకాశాలు లభిస్తాయి. వినియోగదారులు కూడా నాణ్యమైన సేంద్రియ ఉత్పత్తులను నేరుగా రైతుల వద్ద నుండే పొందగలరు అని తెలిపారు. ఎమ్మెల్యే, కలెక్టర్ సంతలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. రైతులు, చేనేత కార్మికులు, గిరిజన కళాకారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి ఉత్పత్తుల ప్రత్యేకతలు, ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారు ప్రదర్శించిన సేంద్రియ పంటలు, చేనేత వస్త్రాలు, గిరిజన హస్తకళా ఉత్పత్తులను అభినందించారు.




# మొంథా తుఫాన్ ప్రభావం

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్



**హన్మకొండ జిల్లా, హసన్ పర్తి(జై భీమ్ న్యూస్)**

మొంథా తుఫాన్ కారణంగా హసన్పర్తి మండల పరిధిలో భారీగా పంట నష్టం సంభవించిందని సిపిఎం పార్టీ మండల కమిటీ బృందం సర్వే నిర్వహించింది. ఈ సర్వేను పార్టీ మండల కమిటీ సభ్యుడు పుల్ల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేకు అతిథిగా హాజరైన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి రాజులరాములు మాట్లాడుతూ మోదం తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం తక్షణమే నష్టపోయిన రైతులను ఆదుకోవాలి. ప్రతి ఎకరానికి రూ.80,000 నష్టపరిహారం చెల్లించాలి అని ఆయన డిమాండ్ చేశారు. సర్వేలో భాగంగా పెంబర్తి గ్రామంలో పత్తి, మొక్కజొన్న, వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని బృందం గుర్తించింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వేలు రజిత, జోరిక మొగిలి, తాళ్లపెల్లి జయ, ఐలయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

# బోనగిరి ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించిన తంగళ్లపల్లి రమేష్

**ఎల్కతుర్తి, నవంబర్ 1 (జై భీమ్ న్యూస్)**

ఎల్కతుర్తి గ్రామానికి చెందిన మరణించిన బోనగిరి ఐలయ్య కుటుంబాన్ని తంగళ్లపల్లి యువసేన వ్యవస్థాపకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్లపల్లి రమేష్ గారు పరామర్శించారు. ఐలయ్య మరణంపై ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన రమేష్, ఆ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. కుటుంబానికి ఆర్థిక భారం కొంత తగ్గించాలన్న ఉద్దేశంతో ఆయన 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా కష్టకాలంలో ప్రజలతో నిలబడి సహాయం చేయడం మనందరి కర్తవ్యము. ఐలయ్య కుటుంబానికి భవిష్యత్తులో కూడా అన్ని విధాల సహాయం అందించేందుకు ప్రయత్నిస్తాను," అన్నారు. ఈ కార్యక్రమంలో తంగెళ్లపల్లి రాజ్‌కుమార్, ఎల్కతుర్తి రజక సంఘం అధ్యక్షుడు బండి కుమారస్వామి, తంగెళ్లపల్లి కొమరయ్య, బోనగిరి కుమారస్వామి, పడాల మల్లయ్య, గొడిశాల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ సేవలకు కోరుట్ల పోలీసులకు ప్రశంస పత్రాలు

**ప్రతిభ చూపిన ఎస్ఐ చిరంజీవి, వాసి రాజశ్రీ, పీసీ రాజ్ కిరణ్‌లను సత్కరించిన ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల జిల్లా జై భీమ్ న్యూస్**

కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న ముగ్గురు పోలీసు సిబ్బందికి ప్రత్యేక గౌరవం లభించింది. వృత్తిరీత్యా కృషి, క్రమశిక్షణ, ప్రజల పట్ల అంకితభావంతో సేవలు అందించినందుకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ వారిని ప్రశంస పత్రాలతో సత్కరించారు. ఈ గౌరవం అందుకున్న వారు ఎస్ఐ ఎం. చిరంజీవి, వాసి రాజ, పీసీ రాజ్ కిరణ్. వీరు తమ విధుల్లో నిబద్ధత, సమర్థత చూపుతూ పోలీస్ వ్యవస్థ ప్రతిష్టను పెంచారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పోలీసులు సమాజ భద్రతకు పునాది. తమ బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తించే అధికారులు వ్యవస్థకు ఆదర్శం. మీ కృషి గుర్తింపు పొందడం మాకు గర్వకారణం అని అన్నారు. ప్రశంస పత్రం అందుకున్న అధికారులు తమకు లభించిన ఈ గుర్తింపు మరింత ప్రేరణగా తీసుకుని, ప్రజాసేవలో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ సత్కార కార్యక్రమం పోలీస్ సిబ్బందిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. సమాజ రక్షణలో తమ సేవలను మరింత మెరుగుపరచడానికి పోలీసులు సంకల్పబద్ధంగా ఉన్నారు.

# లక్కీడిప్ ద్వారా మద్యం దుకాణం దక్కించుకున్న ఉపాధ్యాయిని బి. పుష్ప సస్పెన్షన్

**మహబూబ్‌నగర్ జిల్లా జై భీమ్ న్యూస్**



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER: MAHABUBNAGAR.
Rc.No. B2/Spl/2025. Date: 31.10.2025

Sub:- School Education – Smt.B Pushpha, PET, GHS Ramnagar, Mahabubnagar district – Participated in Liquor tenders and got successes in tender shop – Suspension from service – Orders – Issued.

&&&

Whereas, it came to the notice of the undersigned, Smt. B Pushpha, PET, GHS Ramnagar, Mahabubnagar district has Participated in Liquor tenders and got successes in tender shop and paid the tender amount to the Excise department.

And whereas the undersigned after careful examining the matter and in the circumstances of the case, it is necessary to place Smt.B Pushpha, PET, GHS Ramnagar, Mahabubnagar district under suspension with immediate effect.

Now therefore in exercise of the powers conferred under Sub-Rule 8 (1)(a) of CCA Rules 1991, Smt.B Pushpha, PET, GHS Ramnagar, Mahabubnagar district is placed under suspension with immediate effect. She shall continue to be under suspension until conclusion of the disciplinary proceedings.

It is further ordered that during the period of this order remains in force she shall not leave the headquarters without obtaining prior permission of the undersigned.

He will be paid subsistence allowance as per rule F.R. 53 during the period of suspension.

The receipt of the proceedings should be acknowledged.

District Educational Officer,
Mahabubnagar.

To,
Smt.B Pushpha, PET, GHS Ramnagar, Mahabubnagar district through HM Concerned.
Copy to the Head Master, GHS Ramanagar, Mahabubnagar district.
Copy to the Mandal Educational Officer, MP. Mahabubnagar Urban.
Copy to the DTO/STO concerned.

రాంనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో (జిహెచ్ఎస్ రాంనగర్) శారీరక విద్యా ఉపాధ్యాయురాలు (పిఈటీ) బి. పుష్ప లక్కీడిప్ ద్వారా మద్యం టెండర్ దుకాణం దక్కించుకున్న ఘటన బయటపడింది. ఈ విషయం జిల్లా విద్యా అధికారి (డిఈఓ) దృష్టికి రావడంతో వెంటనే ఆమెను సస్పెండ్ చేయడం జరిగింది. డిఈఓ కార్యాలయం నుండి ఆర్సీ.నం. బి 2/ఎస్పీఎల్/2025, తేదీ 31.10.2025 న విడుదలైన ఉత్తర్వుల్లో పేర్కొన్న వివరాల ప్రకారం ౦ బి. పుష్ప మద్యం టెండర్‌లో పాల్గొని విజయాన్ని సాధించి, ఎక్సైజ్ శాఖకు టెండర్ మొత్తం చెల్లించినట్లు నిర్ధారణ అయ్యింది. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన అనంతరం, ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి ఈ విధమైన వాణిజ్య కార్యకలాపాల్లో పాల్గొనడం సేవా నియమావళికి విరుద్ధం కావడంతో ఆమెను వెంటనే సస్పెండ్ చేయడం అవసరమని డిఈఓ నిర్ణయించారు. ఆదేశాల ప్రకారం, ఆమెపై సీసీఎ రూల్స్ 1991, రూల్ 8(1)(ఏ) కింద చర్యలు తీసుకున్నారు. విచారణ పూర్తయ్యే వరకు ఆమె సస్పెన్షన్‌లోనే కొనసాగాలి. అలాగే సస్పెన్షన్ కాలంలో ప్రధాన కార్యాలయం విడిచి వెళ్లరాదని, అవసరమైతే డిఈఓ అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. అదే సమయంలో ఆమెకు ఎఫ్.ఆర్.53 నిబంధనల ప్రకారం సబ్సిస్టెన్స్ అలవెన్సు (తాత్కాలిక భత్యం) అందజేయాలని ఉత్తర్వులో స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వు కాపీలు సంబంధిత హెడ్‌మాస్టర్, మండల విద్యాధికారి, మరియు ఖజానా అధికారులకు పంపించబడ్డాయి.

# సంగాల ప్రేమ్ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు ...

**భీమారం చెరువు కట్ట పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు .**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ భీమారం గ్రామానికి చెందిన డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగాల ప్రేమ్ అనారోగ్యంతో నిన్న మరణించగా, నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐ.పీ.ఎస్ అధికారి కే.ఆర్ నాగరాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం, మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా భీమారం చెరువు కట్ట చుట్టుపక్కల ఉన్న కాలనీలు నీట మునిగిన నేపథ్యంలో, ఎమ్మెల్యే, స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, చెరువు పరిసర ప్రాంతాల్లో అక్రమంగా కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. అలాగే, వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇళ్లకు ప్రభుత్వం నుంచి తగిన నష్టపరిహారం అందేలా సీఎం రేవంత్ రెడ్డి కి నివేదిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కబ్జాలకు గురైన ప్రాంతాలను అధికారులు సర్వే చేయించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటికి మంజూరు అయిన 50కోట్ల అభివృద్ధి





**పనులను త్వరితగతిన చేపట్టాలి**

**టోపోగ్రాఫి ఆధారంగా డ్రైనేజిలు, సిసి రోడ్లు డిజైన్ చేయాలి**

**మున్సిపాలిటీలో ఎక్కడా ఒక్క చుక్క నీరు ఆగకుండా డ్రైనేజీల నిర్మాణం చేయాలి**

**ప్రాధాన్యత క్రమంలో 50 కోట్ల పనులను చేపట్టాలి**

**జై భీమ్ న్యూస్( స్టేషన్ ఘన్పూర్)**

స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం. జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తో కలిసి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ... స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో ఎక్కడా కూడా ఒక్క చుక్క డ్రైనేజీ వాటర్ కానీ, వర్షపు నీరు కానీ ఆగకుండా డ్రైనేజిల నిర్మాణం, వరద కాలువల నిర్మాణం చేపట్టాలని స్పష్టం చేశారు. ముందుగా టోపోగ్రాఫి ఆధారంగా డ్రానేజీలు, వరద కాలువలు, సిసి రోడ్లు డిజైన్ చేయాలని సూచించారు. మొదటి ప్రాధాన్యత 18 డివిజన్లలో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని అన్నారు. రెండవ ప్రాధాన్యతలో వరద కాలువల నిర్మాణం, రోడ్డు వెడల్పు పనులు, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని తెలిపారు. మూడవ ప్రాధాన్యతలో బిల్డింగ్స్, పార్క్, ఇంటిగ్రెటెడ్ మార్కెట్ పనులు చేపట్టాలని సూచించారు. నెల రోజులలో మొత్తం 50కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం అయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. త్వరితగతిన పనులు ప్రారంభించి పూర్తి చేయాలని అన్నారు. ఎప్పటిప్పుడు పనుల పురోగతిని పర్యవేక్షించాలని ఆర్డివో, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని పనులు చేయాలని సూచించారు. పక్కాగా డ్రైనేజి అవుట్ లెట్ లను గుర్తించి డ్రైనేజీలు, వరద కాలువల నిర్మాణం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డివో వెంకన్న, మున్సిపల్ కమిషనర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరద నష్టంపై త్వరగా సర్వేను పూర్తి చేయాలి

**రోడ్ల మరమ్మతులు సత్వరమే పూర్తి చేసి రాకపోకలకు పునరుద్ధరణ చర్యలు చేపట్టండి**

**మున్సిపల్, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**జై భీమ్ న్యూస్ (హనుమకొండ)**







వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టంపై సర్వే త్వరగా పూర్తిచేసి ఆ నివేదికను త్వరగా అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. శనివారం తీవ్ర వరద ప్రభావంతో హనుమకొండలోని సమ్మయ్య నగర్ పరిధిలోని కాలనీల్లో జరిగిన నష్టం పై అధికారులు ప్రాథమిక అంచనా కోసం సర్వే నిర్వహిస్తుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న సర్వే తీరును కలెక్టర్ పరిశీలించి అధికారులు, బాధితులతో మాట్లాడారు. అదేవిధంగా అమరావతి నగర్ లో దెబ్బతిన్న రోడ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వరద ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఇంటికి వెళ్లి నష్టం జరిగిన వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. నష్టపరిహారాన్ని అందించేందుకు ప్రాథమిక అంచనా కోసం చేపట్టిన ఈ సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు. నష్టపోయిన ఏ ఒక్క ఇల్లు కూడా విడిచి పెట్టొద్దని పేర్కొన్నారు. నీట మునిగిన ప్రాంతాల్లోని ఇండ్లు, రోడ్లు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో పేరుకుపోయిన బురదను వెంటనే తొలగించాలని అగ్నిమాపక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించగా ఆరు అగ్నిమాపక యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. దెబ్బతిన్న రోడ్లను సత్వరమే తాత్కాలిక మరమ్మతులు చేయించి రాకపోకలు సాగే విధంగా పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వరద ముంపు భారీ నుండి తప్పించేందుకు సమ్మయ్య నగర్, వివేక్ నగర్, అమరావతి నగర్, టీవీ టవర్ కాలనీలలో శాశ్వత పరిష్కారం కోసం రిటైనింగ్ వాల్స్ ఏర్పాటు కోసం అంచనా వేసి ప్రతిపాదనలు అందజేయాలన్నారు. ముంపు కాలనీలలో పారిశుద్ధ్య నిర్వహణను వేగవంతం చేయాలన్నారు. అక్కడ ఉన్న బాధిత కుటుంబాలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరద నష్టం వల్ల కలిగిన వివరాల నివేదికను ప్రభుత్వానికి అందించి పరిహారం అందించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఎక్కడైనా దెబ్బతిన్న రోడ్లను త్వరగా మరమ్మతు పనులు చేయించి రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, సిఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, ఆర్ అండ్ బి డీఈలు ఉదయ్, గోపికృష్ణ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# నర్సంపేట డివిజన్‌లో విషాదం

**ఎస్ఐ ఆత్మహత్య**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూ స్**

నర్సంపేట డివిజన్‌లో ఓ పోలీసు అధికారి బలవన్మరణానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే, ఖానాపురం, చెన్నారావుపేట మండలాల పరిధిలో స్పెషల్ బ్రాంచ్ ఎస్సై (ఎస్‌బి ఎస్సై) గా విధులు నిర్వహిస్తున్న ఎం.డి. ఆసిఫ్ (57) శుక్రవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆసిఫ్ నర్సంపేట పట్టణంలోని వల్లభ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. గత కొంతకాలంగా కుటుంబ సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు సమాచారం. శుక్రవారం రోజున విధులకు హాజరైన ఆయన, రాత్రి ఇంట్లోనే పురుగుల మందు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకున్నారు. తీవ్ర అస్వస్థతకు గురైన ఆసిఫ్‌ను కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ శనివారం ఉదయం ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మృతి చెందారు. ఈ ఘటనపై నర్సంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సహోద్యోగులు, పోలీసు ఉన్నతాధికారులు ఆసిఫ్ మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు.



# పివోకెలో మానవహక్కుల ఉల్లంఘన

**న్యూఢిల్లీ,నవంబర్ 1(జై భీమ్ న్యూస్):**

అంతర్జాతీయ వేదికగా పాకిస్థాన్ కు మరోసారి భంగపాటు ఎదురైంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రజల బహిరంగ తిరుగుబాటును అక్కడి దళాలు అణచివేస్తున్నాయని, అక్కడ జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనను వెంటనే ఆపాలని భారత్ (ఎనిటతిజీ) డిమాండ్ చేసింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో చర్చ సందర్భంగా మన దౌత్యవేత్త భవిక మంగళానందన్ మాట్లాడుతూ.. పాక్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పీవోకేలో తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలు కొనసాగుతున్నాయన్నారు. వీటిని వెంటనే ఆపాలని ఆమె డిమాండ్ చేశారు. 'ఆ ప్రాంతంలోని ప్రజలు ప్రాథమిక హక్కు, స్వేచ్ఛ కోసం చేస్తున్న తిరుగుబాటును ఆ దేశ దళాలు అణచివేస్తున్నాయి. ఈ క్రమంలో అనేకమంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు' అని ఆమె పేర్కొన్నారు. ఐరాసలో జరిగే చర్చల్లో భారత్‌పై నిందలు మోపేందుకు ఆ దేశ దౌత్యవేత్తలు చేస్తున్న ప్రయత్నాలను ఆమె తప్పుబట్టారు. పాక్ ద్వంద్వవైఖరి, కపటత్వంపై సమయం వెచ్చించడం, దృష్టిపెట్టాల్సిన అవసరం లేదన్నారు. భారతదేశ ప్రజాస్వామ్యంపై పాక్ చేస్తున్న ఆరోపణలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్న విషయాన్ని గుర్తుచేశారు. వారి ఆరోపణలు, అబద్దాలు వాస్తవాలను మార్చలేవని భవిక అన్నారు. ఇటీవల కశ్మీరీ ప్రజలు ఎన్నికల్లో పాల్గొన్న విషయాన్ని ఆమె ఇక్కడ ప్రస్తావించారు. ఈసందర్భంగా ఆ దేశ సామాజిక, ఆర్థిక పురోగతి గురించి అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూకశ్మీర్, లద్దాఖ్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని మంగళానందన్ పునరుద్ఘాటించారు. ఈ క్రమంలో మానవ హక్కుల పరిరక్షణకు భారత్ తీసుకుంటున్న చర్యలను ఆమె ఎత్తి చూపారు.

సమస్యలపై సమరంగా
జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

# వర్ష ప్రభావిత ప్రాంతంలో ఆరోగ్య పరిస్థితులపై డిఎంహెచ్ఓ ఏ.అప్పయ్య పర్యటన





**హన్మకొండ జిల్లా, నవంబర్ 1(జై భీమ్ న్యూస్)**

బోడగుట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఇచ్చిన సమాచారం మేరకు, హనుమకొండ జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ.అప్పయ్య గత మూడు రోజులుగా వర్షాల కారణంగా ఇళ్లలో నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకొని 49వ డివిజన్ పరిధిలోని రైల్వే ట్రాక్ తరువాత ఉన్న ఇందిరమ్మ కాలనీని సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించి, వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. పక్షవాతంతో బాధపడుతున్న మాదారపు రమేష్, చర్మ సంబంధిత సమస్యతో బాధపడుతున్న మరికొందరిని పరిశీలించి తగిన చికిత్స అందజేశారు. వైద్యాధికారి, సూపర్వైజర్ల పర్యవేక్షణలో, ఒక్కో బృందంలో ఇద్దరు ఏఎన్ఎంలు, ఆశాలతో కూడిన ఐదు బృందాలు ఏర్పాటు చేసి ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించడంతో పాటు వర్షాల ప్రభావం వల్ల తలెత్తే వ్యాధులను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి బృందానికి 16 రకాల మందులతో కూడిన కిట్లు అందజేయబడ్డాయి. శనివారం మొత్తం 125 ఇండ్లను సందర్శించి, జ్వరంతో బాధపడుతున్న ఇద్దరికీ, జలుబు మరియు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు. డిఎంహెచ్ఓ అప్పయ్య మాట్లాడుతూ – అవసరాన్ని బట్టి మళ్లీ వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు ఇంటింటి సర్వే కొనసాగిస్తాం అని తెలిపారు. అలాగే సానిటేషన్, యాంటీ లార్వా చర్యల నిమిత్తం కార్పొరేషన్ ముఖ్య వైద్యాధికారికి సమాచారం అందించాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సృజన, డెమో వి. అశోక్ రెడ్డి, సూపర్వైజర్లు రాజశ్రీ, స్వరూప, హెల్త్ అసిస్టెంట్లు ప్రసాద్, మధు, అరుణోదయ, సరిత, శారద, పూజ, అనిత, రంజిత్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వర్షాల ప్రభావంతో హాస్టల్‌లో ఇబ్బందులు : విద్యార్థుల ఆందోళన




**హన్మకొండ, నవంబర్ 1 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో హంటర్ రోడ్ ప్రభుత్వ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులను తాత్కాలికంగా హసన్పర్తి మండలంలోని సుబ్బయ్యపల్లి వసతిగృహంలో ఉంచినట్లు సమాచారం. అయితే అక్కడి పరిస్థితులు విద్యార్థులకు దుర్భరంగా మారాయి. గత మూడు రోజులుగా విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి సరఫరా లేకపోవడం, స్నానానికి నీరు అందకపోవడం, ఆహారం కూడా తగినంతగా అందకపోవడం విద్యార్థులను తీవ్ర అసంతృప్తికి గురి చేసింది. హాస్టల్‌లో శుభ్రత లేకపోవడం, మురుగు నీరు నిల్వ ఉండటం వంటి సమస్యలు కూడా బయటపడ్డాయి. దీంతో విద్యార్థులు వసతిగృహంలోనే ఆందోళన చేపట్టి, తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులు మాట్లాడుతూ %–% ప్రభుత్వం తాత్కాలిక వసతి కల్పించినా, కనీస సదుపాయాలు కూడా అందించడం లేదు. తాగునీరు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. భోజనం కూడా సమయానికి అందడం లేదు. హాస్టల్ పరిసరాలు అస్వచ్ఛంగా మారాయి. మురుగు నీరు నిల్వ ఉండడంతో దోమల సమస్య పెరిగింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానికులు కూడా స్పందిస్తూ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. వెంటనే నీరు, ఆహారం, శుభ్రత సౌకర్యాలు అందించాలి అని సూచించారు. మరోవైపు జిల్లా విద్యాశాఖ అధికారులు విద్యార్థుల సమస్యలపై సమాచారం సేకరిస్తున్నట్లు తెలిసింది. అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు తెలుస్తోంది. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## వట్టి కోట అల్వార్ స్వామి జయంతి

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**




కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో వట్టికోట అలవర్ స్వామి జయంతి కార్యక్రమానికి తెలుగు విభాగం అధ్యక్షులు డాక్టర్. మామిడి. లింగయ్య మాట్లాడుతూ వట్టికోట అలవర స్వామి వట్టి కోట కాదు గట్టి కోట రచయితల్లో ప్రజల మనిషి ప్రజల మనుషుల్లో రచయిత కొట్టుకోట అల్వార్ స్వామి. వీరు ప్రజల మనిషి నవల తెలంగాణ ప్రాంతానికి వన్నె తీసుకొచ్చింది అదేవిధంగా జాగిర్దారులు. జమిందార్ల కష్టజీవులను ఎలా తమ ప్రయోజనాల కోసం వాడుకున్నది వాళ్లలో చైతన్య వచ్చినప్పుడు వాళ్లని ఎలా అనుగదొక్కింది. ఈ నవలలో కనిపిస్తుంది అని, తెలుగు అధ్యక్షులు మాట్లాడారు, అదేవిధంగా పాఠ్యప్రణాళిక అధ్యక్షులు, పాలకమండలి సభ్యులు పాలక మండల్ సభ్యులు మాట్లాడుతూ వట్టికోట అల్వార్ స్వామి, తెలంగాణ ప్రజల మనిషి తెలంగాణ ప్రజలు వీరి యొక్క సాహిత్యాన్ని తప్పకుండా స్ఫూర్తిగా తీసుకోవాలని అదేవిధంగా గంగు నవలలు భూస్వామ్య విధానం గాని స్త్రీల అణిచివేత గాని ఈ విషయాలను ప్రస్తావిస్తూ తెలంగాణ సమాజం చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందని డాక్టర్.చిర్ర.రాజు మాట్లాడారు అదేవిధంగా డాక్టర్. సదాశివ మాట్లాడుతూ వట్టికోట అల్వార్ స్వామి గొప్ప రచయిత వారి యొక్క సాహిత్యం వ్యవహారిక భాషలో రాసుకోవడం తెలంగాణ ప్రజలు అదృష్టంగా భావించడం జరిగింది. ఇలాంటి సాహిత్యం సమాజాన్ని మార్చే అటువంటి సాహిత్యం ఎంతైనా అవసరం అని డాక్టర్.సదాశివుడు మాట్లాడారు ఈ కార్యక్రమంలో పి.డి.ఎఫ్ స్కాలర్, ఎం.ఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ ఆర్గానిక్ రైతుల సంత ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ స్నేహ శబరీష్



**హన్మకొండ, నవంబర్ 1 (జై భీమ్ న్యూస్)**

ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే దిశగా సేంద్రియ వ్యవసాయానికి, గ్రామీణ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నాడు హనుమకొండ పబ్లిక్ గార్డెన్స్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా వేదికలో ఏర్పాటు చేసిన జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ – సేంద్రియ ఉత్పత్తుల వినియోగం మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గ్రామీణ రైతులు ఉత్పత్తి చేసే ఆర్గానిక్ ఆహార పదార్థాలు నేటి మోడరన్ ఫుడ్ కంటే ఎంతో మెరుగైనవి. ఈ సంత ద్వారా రైతులకు కొత్త మార్కెట్ అవకాశాలు లభిస్తాయిబీ వినియోగదారులు కూడా నాణ్యమైన సేంద్రియ ఉత్పత్తులను నేరుగా రైతుల వద్ద నుంచే పొందగలరు అని తెలిపారు. తరువాత ఎమ్మెల్యే, కలెక్టర్ సంతలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించి, రైతులు, చేనేత కార్మికులు, గిరిజన కళాకారులతో మాట్లాడారు. వారి ఉత్పత్తుల ప్రత్యేకతలు, ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. వారు ప్రదర్శించిన సేంద్రియ పంటలు, చేనేత వస్త్రాలు, గిరిజన హస్తకళా ఉత్పత్తులను అభినందిస్తూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ తరహా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, మహిళా సంఘాలు, రైతు సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి వేలం వేయొద్దు క్రీడా స్థలాన్ని క్రీడలకే వినియోగించాలి

**టిడిపి ధర్నా**

**హన్మకొండ, నవంబర్ 1 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ బస్టాండ్‌కు కూతవేటు దూరంలో ఉన్న ప్రభుత్వ భూమిని వేలం వేయకుండా నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ టిడిపి శ్రేణులు కూడా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ ధర్నాలో టిడిపి నాయకులు చీకటి రాజు మాట్లాడుతూ ు ఈనెల 3వ తేదీన కోట్లాది రూపాయల విలువ కలిగిన ప్రభుత్వ భూమిని వేలం వేయాలని అధికారులు ప్రణాళిక చేస్తున్నారని తెలిపారు. ఆ వేలాన్ని వెంటనే రద్దు చేయకపోతే, అన్ని రాజకీయ పార్టీలతో పాటు సామాజిక సంఘాలను కలుపుకొని ఐక్య వేదిక ఏర్పరచి పెద్దఎత్తున ఉద్యమం చేస్తాం" అని హెచ్చరించారు. అలాగే ఆయన మాట్లాడుతూ ఈ స్థలాన్ని స్వర్గీయ క్రీడా శాఖ మంత్రి దాస్యం ప్రణయ భాస్కర్ కేవలం క్రీడల కోసం మాత్రమే వినియోగించాలని నిర్ణయించారు. ఆయన ఆశయాలను విస్మరించి అధికార యంత్రాంగం ఇప్పుడు భూమి అమ్మకానికి ప్రయత్నించడం దురదృష్టకరం అని విమర్శించారు. ఇంకా ఇటీవల మాజీ మంత్రి కడియం శ్రీహరి ఈ స్థలంలో క్రీడాకారుల హాస్టల్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. అందువల్ల, ఈ స్థలాన్ని అమ్మకానికి పెట్టకుండా క్రీడాకారుల కొరకు హాస్టల్ భవనం నిర్మించాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం టిడిపి ప్రతినిధులు కూడా వైస్ చైర్మన్ చాహత్ బాజ్పాయ్ ను కలసి భూమి వేలాన్ని రద్దు చేయాలంటూ వినతిపత్రం సమర్పించారు.



## నెక్కొండలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ సత్య శారద దేవి





**నెక్కొండ, నవంబర్ 1 (జై భీమ్ న్యూస్)**

జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డా. సత్య శారద శనివారం నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని రెడ్లవాడ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. బి. సాంబశివరావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవలి వర్షాల కారణంగా ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో, ఇంటింటి జ్వరం సర్వే నిర్వహించి ప్రజలకు తగిన వైద్య సేవలు అందించాలని ఆమె అధికారులను ఆదేశించారు. అలాగే ఆరోగ్య మందిరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రోజువారీ సర్వే రిపోర్టులు జిల్లా కార్యాలయానికి పంపాలని సూచించారు. ఉద్యోగులు తమ పనిలో నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం డా. బి. సాంబశివరావు నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు రిజిస్టర్, మెడికల్ స్టోర్ రిజిస్టర్, ఐఎల్ఆర్ పరిశీలించి తగిన సూచనలు చేశారు. మలేరియా, ఫైలేరియా, చికెన్ గునియా, డెంగ్యూ, నీళ్ల విరేచనాలు, టైఫాయిడ్ వంటి అంటువ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్నందున, ఆశా కార్యకర్తల నుండి వైద్యాధికారుల వరకు ఇంటింటి సర్వేలు నిర్వహించి గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సమయంలో ఎలాంటి సెలవులు మంజూరు చేయరాదని, సిబ్బంది తమ హెడ్‌క్వార్టర్‌లోనే ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖతో సమన్వయం చేసుకొని మలేరియా సిబ్బంది ద్వారా త్రాగునీటి క్లోరినేషన్, స్ప్రేయింగ్, ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పనిలో నిర్లక్ష్యం వహించే వారిపై సిసిఏ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైద్య అధికారులు, సిబ్బంది, సీసీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్**

**హన్మకొండ, నవంబర్ 1(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ కార్యవర్గ సమావేశం అలంకార్ జంక్షన్‌లోని టీఎన్జీవోస్ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగుల అనేక సమస్యలు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్నాయనీ, ప్రభుత్వం వెంటనే వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అతను మాట్లాడుతూ, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) తక్షణమే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. హెల్త్ కార్డుల అమలు పూర్తిస్థాయిలో జరగకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ఐదు డీఏలు (డిఎ) ఇవ్వకపోవడం, 1-7-2023 నుండి అమలులోకి రావాల్సిన నూతన వేతన సవరణ (పి. ఆర్. సి) పై ప్రభుత్వం మౌనం పాటించడం ఉద్యోగుల్లో అసంతృప్తిని కలిగిస్తోందని అన్నారు. రిటైర్ అయిన ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆలస్యమవుతున్నాయని, వాటిని ఎప్పటికప్పుడు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించి 51శాతం ఫిట్‌మెంట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2025 సంవత్సరానికి సంబంధించిన డైరీ, క్యాలెండర్ పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. హనుమకొండ జిల్లాలో పెద్దఎత్తున ఉద్యోగుల సమస్యల సాధన సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇక టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, కార్యదర్శి ముజీబ్ ల చొరవతో ప్రభుత్వం పెండింగ్ బిల్లుల కోసం ?750 కోట్లు విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే నాయిని రవీందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య మాట్లాడుతూ, యూనియన్ బలోపేతం కోసం మెంబర్షిప్‌ను విస్తృతంగా పెంచాలని సూచించారు. అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్ మాట్లాడుతూ, హనుమకొండ టీఎన్జీవోస్ యూనియన్ ఉద్యోగుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా కోశాధికారి పనికెల రాజేష్ మాట్లాడుతూ, ప్రతి కార్యాలయంలో ఉద్యోగులు తప్పనిసరిగా యూనియన్ సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. సమావేశం అనంతరం జిల్లా ఉపాధ్యక్షురాలు మరియు మహిళా వింగ్ కన్వీనర్ రాజ్యలక్ష్మి పదవీ విరమణ నేపథ్యంలో ఘనంగా సన్మానించారు. అలాగే, టీఎన్జీవో కేంద్ర సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన భూక్యా రాము నాయక్, సోషల్ వెల్ఫేర్ అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రాజీవ్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్, రాజమౌళి, చీకటి శ్రీనివాస్, సురేష్, కల్పనా, రాజేశ్వర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, రాజీవ్, పైడి రాజు, మల్లేశం, సుదర్శన్, ఉదయ్ భాస్కర్, ప్రణయ్, పృథ్వి, కళ్యాణి, శ్రీలత, రాజమణి, హరినాథ్, అశోక్, మహబూబ్, వెంకట్రాం రెడ్డి, వెంకన్న, కృష్ణ, శిరీష, రజిత, మాధవి, నాగరాణి, సుధాకర్, నవీన్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు బకాయిల విడుదలలో జాప్యం ఎందుకు..?







**విద్యార్థులకు అన్యాయం : ఏఐఎస్ఎఫ్ ఆందోళన విద్యార్థులకు ఓటు హక్కు లేదని నిర్లక్ష్యమా?" : భాషబోయిన సంతోష్**

**హన్మకొండ, నవంబర్ 1(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ నైమ్‌నగర్‌లో శనివారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల తక్షణ విడుదల కోరుతూ భిక్షాటన రూపంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ మాట్లాడుతూ ు గత నాలుగేళ్లుగా సుమారు ?8,300 కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. పేద విద్యార్థులు తమ సర్టిఫికెట్లు పొందలేక, చదువును కొనసాగించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం దారుణం అని అన్నారు. అదే సమయంలో ఆయన ప్రభుత్వం వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ విద్యార్థులు తమ హక్కు కోసం రోడ్డెక్కుతుంటే, ప్రభుత్వం మాత్రం విద్యాసంస్థలపై విజిలెన్స్ దాడులు చేస్తామని బెదిరిస్తోంది. ఇది బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్ర. ఇద్దరు మంత్రులు ఉన్నా ఉమ్మడి వరంగల్ జిల్లాలో విద్యార్థుల సమస్యలపై కనీస అవగాహన కూడా లేకపోవడం బాధాకరం అని పేర్కొన్నారు. భాషబోయిన సంతోష్ ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, లేకపోతే విద్యార్థులు గెరిల్లా యుద్ధం తరహాలో ఉద్యమం ప్రారంభిస్తారని హెచ్చరించారు. అవసరమైతే ఎమ్మెల్యేలు, మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఒట్నూరి ప్రణీత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, జక్కుల భానుప్రసాద్, సహాయ కార్యదర్శి బుజ్జి జ్యోతి, సభ్యులు సిపతి వినయ్, చరణ్ గౌడ్, రాజు, రమేష్, రమ్య, సృజన, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో లబ్ధిదారులకు భోజనాలు, గుడ్లు పంపిణీ

**జిల్లా సంక్షేమ అధికారి జయంతి పర్యటన ు కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు సహాయక చర్యలు కొనసాగింపు**





**హన్మకొండ, నవంబర్ 1(జై భీమ్ న్యూస్)**

హనుమకొండలో ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావంతో వరద ముంపు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి శనివారం అమరావతి నగర్, గోపాల్‌పూర్ ప్రాంతాలలోని రెండు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. బాలింతలు, గర్భిణీలు, చిన్నారులకు అందించే ఆహార పదార్థాలను పరిశీలించి, వాటి భద్రతపై వివరాలు సేకరించారు. ఆమె మాట్లాడుతూ ు ఆహార పదార్థాలకు ఎటువంటి నష్టం జరగలేదు. అయితే జవహర్ కాలనీలోని కొన్ని రికార్డులు నీటి ముంపుతో దెబ్బతిన్నాయి అని తెలిపారు. జయంతి అంగన్వాడీ లబ్ధిదారులకు అక్షయపాత్ర ద్వారా వేడిగా వండిన భోజనాలు, గుడ్లు ఇంటింటికి చేరేలా చర్యలు తీసుకున్నాం. కలెక్టర్ ఆదేశాల మేరకు చిన్నారులకు బాలామృతం, లబ్ధిదారులకు వేడి భోజనం, గుడ్లు అందజేస్తున్నాం," అని తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు ఆమె సూచిస్తూ ు "వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండి, లబ్ధిదారుల సేవలో నిరంతరం నిమగ్నమై ఉండాలి అని ఆదేశించారు.

## జూనియర్ పంచాయతీ సెక్రటరీ స్పోర్ట్స్ కోటా జాబితా విడుదల

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ జూనియర్ పంచాయతీ సెక్రటరీ ఉద్యోగాల్లో భాగంగా స్పోర్ట్స్ కోటాలో భర్తీ చేయాల్సిన 172 మంది అర్హుల జాబితాను పంచాయతీ రాజ్ శాఖ విడుదల చేసింది. ఈ పోస్టులకు నాలుగేళ్ల కిందట పరీక్ష జరిగింది. అయితే హైకోర్టులో స్పోర్ట్స్ కోటా అంశంపై పిటిషన్ దాఖలు చేయగా.. ఇటీవల దాన్ని కొట్టేసింది. దీంతో అర్హుల జాబితాను రిలీజ్ చేశారు. https://epanchayat.telangana.gov.in/cs. లో హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీని ఎంటర్ చేసి చెక్ చేసుకోవచ్చు.

## వరదల అనంతరం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**డీఎంహెచ్ఓ డా. అప్పయ్య**



**హన్మకొండ, నవంబర్ 1 (జై భీమ్ న్యూస్)**

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా హనుమకొండ జిల్లాలో పలు ప్రాంతాలు వరద ముంపుకు గురైన నేపథ్యంలో ప్రజలు ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అప్పయ్య సూచించారు. వరదల అనంతరం నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు, చర్మవ్యాధులు, దోమల ద్వారా వచ్చే జ్వరాలు వంటి సమస్యలు పెరుగుతాయని ఆయన తెలిపారు. ప్రజలందరూ తప్పనిసరిగా ఈ సూచనలను పాటించాలని సూచించారు. డా. అప్పయ్య మాట్లాడుతూ త్రాగునీటిని తప్పనిసరిగా మరిగించి త్రాగాలి. వరద నీరు లేదా కలుషిత నీటిని త్రాగరాదు. కలుషిత ఆహారం, పాడైపోయిన పదార్థాలను ఉపయోగించకూడదు. ఆహారాన్ని శుభ్రంగా ఉడికించి తినడం వల్ల వ్యాధుల నివారణ సాధ్యమవుతుంది అని పేర్కొన్నారు. అలాగే, దోమల కాటును నివారించడానికి దోమతెరలు, రిపెలెంట్ క్రీములు వాడాలని, ఇళ్ల చుట్టుపక్కల నిలిచిన నీటిని తొలగించుకోవాలని సూచించారు. దోమల ఉత్పత్తి స్థలాలను తొలగించడం, పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరం" అని ఆయన పేర్కొన్నారు. చేతులు సబ్బుతో తరచుగా కడుక్కోవడం, పరిశుభ్రత పాటించడం, అవసరమైతే చేతి శుభ్రపరిచే ద్రావణాలు వాడాలని సూచించారు. విరేచనాలు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా వైద్య శాఖ పర్యవేక్షణలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలు పనిచేస్తున్నాయని, ప్రజలందరూ భయపడకుండా వైద్య సలహాలను పాటించాలని డా. అప్పయ్య తెలిపారు.

## "ప్రజల వద్దకే ప్రజా పాలన వస్తుంటే జీర్ణించుకోలేని బిఆర్ఎస్!"

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేరువ అవుతూ ప్రజా పాలనను నేరుగా గ్రామస్థాయికి తీసుకెళ్తున్న సందర్భంలో, టిఆర్ఎస్ నేతలు అసహనం వ్యక్తం చేయడం దురదృష్టకరమని ఐనవోలు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బరిగల భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు....ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం అంటే ఇదేనని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపిస్తోంది. ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్తూ ప్రతి గ్రామంలో అధికారులను అందుబాటులో ఉంచుతోంది. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు అధికారులు, నేతలను కలవడం కూడా కష్టమయ్యేది. ప్రజలకు చేరువైన పాలన జీర్ణించుకోలేక టిఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. ఇళ్ల పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పునరుద్ధరించి ప్రతి గ్రామానికి మంజూరు చేసింది. బిఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చిందే లేదు మాటలతో ప్రజలను మబ్బ పెట్టినారు. రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ చేసి నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుంది . దీనితో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు, పేద ప్రజలు సంవత్సరాల తరబడి వేచి చూశారు. రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీని అమలు చేసి రైతుల భారాన్ని తగ్గించింది. బిఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు దఫాలుగా వాయిదా వేసి రైతులను మోసం చేసింది. ఫలితంగా అప్పుల భారంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత కరెంట్‌ను నిరంతరంగా అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**






**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని, కేటగిరీ ఏ, లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి, లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. మొదట కేటగిరి ఏ జాబితాను బి.ఎల్.ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కేటగిరి సి, క్యాటగిరి డి, లలోని ఓటర్లను కేటగిరి ఏ, కు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపరచాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జి.డబ్ల్యూ.ఎం.సి కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ జి. సంధ్యా రాణి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమా ఉమారాణిలు, వరంగల్, వర్ధన్నపేట తహసీల్దార్లు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ డి.టి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## తుపాన్ వల్ల నష్టపోయిన అనిల్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి: బిఆర్ఎస్ నాయకులు



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

తుపాన్ వల్ల నష్టపోయిన కందిక అనిల్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తంపుల మోహన్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రం లో మొంథా తుపాన్ వల్ల నిరుపేద కుటుంబమైన కందిక అనిల్ ఇల్లు పూర్తిగా కూలిపోయిందని తెలుసుకుందని కుటుంబాన్ని పరామర్శించి బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ....అర్హులను అణగదొక్కి ఇందిరమ్మ ఇండ్లన్నీ కాంగ్రెసోళ్లే పంచుకుంటున్నారన్నారు. పేదలకు ఇండ్లు రావట్లేదాని,ప్రజాపాలన అని నమ్మించి ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తుందని ఏద్దేవా చేసారు. ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారులకు కేటాయించాలని ఎమ్మెల్యే,కలెక్టర్ లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కళ్లపెల్లి చందర్ రావు, మాజీ సర్పంచులు ఉస్మాన్ ఆలీ, పల్లకొండ సురేష్, కంజర్ల రమేష్,మాజీ ఎంపీటీసీ రాజు,కో ఆప్షన్ మెంబెర్ గుంషావాలి, ఆత్మ డైరెక్టర్ కట్కూరి రాజు, దేవేందర్,సొసైటీ డైరెక్టర్ కుమార్,మాజీ ఉపసర్పంచ్ రమేష్, తీగల లక్ష్మణ్, మామిండ్ల సంపత్, తాటికాయల కుమార్,కాటబోయిన అశోక్, గడ్డం రఘువంశీ, చింత అశోక్, బరిగేల ఈసాక్, మోలుగురి బాబు, జన్ను రాజు,అశోక్, రాజేంద్ర ప్రసాద్, రాజిరెడ్డి, లింగారెడ్డి, రాజశేఖర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నీరే మిగిలింది.... ఆదుకోండి ఎమ్మెల్యే సారూ

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**



ఐనవోలు మండల కేంద్రంలో మొంథా తుఫాన్ కారణంగా కందిక అనిల్ ఇల్లు కూలిపోయింది.ఎస్సీ కులానికి చెందిన వారు.తాను నివాసముండే పెంకుటిల్లు ఇల్లు కూలిపోయిందని వాపోయారు. అదృష్టవశాత్తూ ఆ సమయంలో అనిల్ తో పాటు ఆయన భార్య,ముగ్గురు పిల్లలు, ఇంటి బయట కూర్చుని ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పింది."వర్షాల కారణంగా మా ఇల్లు ధ్వంసమైందని,చెట్ల కింద ఉండే పరిస్థితి ఏర్పడిందని, అని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది. తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఎమ్మెల్యే అంకుల్ మా ఇల్లు కూలిపోయిందని మాకు సహాయం చేయాండని ఎమ్మెల్యే నాగరాజు ను అనిల్ పిల్లలు కోరారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం

**అహనాపెళ్లంట తరహాలో రేవంత్ పాలన**

**ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన నేతలు**

**మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

**హైదరాబాద్,నవంబర్ 1(జై భీమ్ న్యూస్):**

అహానా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని.. కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. తెలంగాణ టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు.. ఆయన సతీమణి, టీడీపీ నాయకురాలు సుజాతతో పాటు పలువురు నేతలు శనివారం నాడు గులాబీ పార్టీలో చేరారు. పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కేటీఆర్. వేసిన నామినేషన్ విత్‌డ్రా చేసుకొని మరీ బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని.. ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారని అన్నారు. మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదని.. ఇక మేయర్ మనకు ఏం పనులు చేస్తుందని దుయ్యబట్టారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారన్న ÷ర్ అయ్యారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి భార్యకి ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కేసీఆర్ అమలు చేశారని.. అలాగే కేసీఆర్ కిట్ ఇచ్చారని కొనియాడారు. తమ హయాంలో ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12వేలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా అన్ని పథకాలు బంద్ అయ్యాయని ఆగ్రహించారు. ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారని.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారన్న ÷ర్ అయ్యారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన ఏ ఒక్క హామీనీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన 420 హామీలు



ఇచ్చారని మండిపడ్డారు. మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ నెల 11న బైపోల్ ఎన్నిక వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పారు. భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు డ్రామా అంటున్నారని చెప్పారు. ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా ప్రజలు తమతోనే ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని.. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు.

## జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన హనుమకొండ విద్యార్థినిం కలెక్టర్, అధికారులు అభినందనలు



**హన్మకొండ, నవంబర్ 1, (జై భీమ్ న్యూస్)**

నాగాలాండ్‌లోని దిమాపూర్‌లో నాకో (నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్) ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి క్విజ్ కాంపిటీషన్లో హనుమకొండ జిల్లా కడిపికొండ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థిని చి. మాటేటి దీక్ష ప్రథమ స్థానాన్ని సాధించింది. హెచ్‌ఐవి/ఎయిడ్స్, టీబీ, మలేరియా, హెచ్.బిఎస్.ఎ.జి, హెచ్.సి.వి, ఇతర ఆరోగ్య అంశాలపై తన అసాధారణ అవగాహనతో జ్యూరీని ఆకట్టుకున్న దీక్షకు రూ. 1 లక్ష నగదు బహుమతి, ట్రోఫీ అందజేయబడింది. శనివారం నగరానికి తిరిగి చేరుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. డిఈఓ, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ం చిన్న వయసులోనే జాతీయస్థాయిలో విజయం సాధించడం గర్వకారణం. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నాం అని అభినందించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య మాట్లాడుతూ ం దీక్ష విజయం తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం. ఆరోగ్య అవగాహన పెంపు దిశగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరం అని అన్నారు. అడిషనల్ డిఎంహెచ్ఓ డా. మదన్మోహన్ రావు మాట్లాడుతూ ం హెచ్‌ఐవి/ఎయిడ్స్ వంటి ఆరోగ్య అంశాలపై యువతలో అవగాహన కల్పించేందుకు ఇలాంటి క్విజ్‌లు ప్రేరణగా నిలుస్తాయి. దీక్ష కృషి యువతకు ఆదర్శప్రాయమైంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీమతి స్వప్న మాధురి, కడిపికొండ స్కూల్ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్, ఎంఈఓ, ఇతర అధికారులు దీక్షకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మాస్ మీడియా ఆఫీసర్ ఆషిక్ కుమార్, డి.ఎ.పి.సి.యూ సూపర్వైజర్ రామకృష్ణ, డిఎండిఓ కమలాకర్, ఐసిటీసీ, పిపిటీసీట్, టి.ఎన్.జి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధార్ అప్‌డేట్: నవంబర్ 1 నుండి కొత్త నియమాలు




**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

ఆన్‌లైన్ ద్వారా అప్‌డేట్: పేరు (నేమ్), చిరునామా (అడ్రస్), పుట్టిన తేదీ (డి ఓ పి), మొబైల్ నంబరు (మొబైల్ నెంబర్) వంటి వివరాలను ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకోవచ్చు.బయోమెట్రిక్ తప్పనిసరి: వేలిముద్రలు (ఫింగర్‌ప్రింట్స్), ఐరిస్ స్కాన్ (ఐరిష్ స్కాన్), ఫొటో (ఫోటో) వంటి బయోమెట్రిక్ వివరాల నవీకరణ కోసం మాత్రం తప్పనిసరిగా ఆధార్ సేవా కేంద్రాన్ని సందర్శించాలి. గుర్తింపు పత్రాలు: ఆధార్ అప్‌డేట్ కోసం పాన్‌కార్డు, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్సు, రేషన్‌కార్డు, జనన ధ్రువీకరణ పత్రం లాంటి ప్రభుత్వ అధికారిక పత్రాలనుఉపయోగించవచ్చు.లినూతన అప్‌డేట్ ఛార్జీలు (న్యూ చార్జెస్)లివివరాల అప్‌డేట్ ఛార్జీ: పేరు, చిరునామా, ఫోన్ నంబరు వంటి వివరాలు అప్‌డేట్ చేయడానికి ?75 చెల్లించాలి.బయోమెట్రిక్ అప్‌డేట్ ఛార్జీ: వేలిముద్రలు, ఐరిస్, ఫొటో వంటి బయోమెట్రిక్ అప్‌డేట్ కోసం ?125 చెల్లించాలి.పిల్లలకు ఉచితం: 5-7 సంవత్సరాలు మరియు 15-17 ఏళ్ల పిల్లలకు బయోమెట్రిక్ అప్‌డేట్ ఉచితం (ఫ్రీ).రీప్రింట్ ఛార్జీ: ఆధార్ పునర్ ముద్రణ (రీప్రింట్ రిక్వెస్ట్) కోసం 40 చెల్లించాలి.ముఖ్య గడువులు (డియడ్లిన్స్) ఉచిత డాక్యుమెంట్ అప్‌డేట్ గడువు: ఆన్‌లైన్‌లో ఉచితంగా డాక్యుమెంట్ అప్‌డేట్ చేసుకునే అవకాశం 2026 జూన్ 14 వరకు ఉంటుంది. ఆ తర్వాత నమోదు కేంద్రాల్లో ?75 చెల్లించాలి. పాన్-ఆధార్ లింకింగ్: పాన్‌కార్డును ఆధార్యూ 200సి తో లింకు చేయడానికి చివరి గడువు డిసెంబరు 31. ఈ తేదీలోపు లింకు చేయకపోతే 2026 జనవరి 1 నుంచి పాన్‌కార్డు చెల్లదు.కే వై సి విధానం: కేవైసీ ( కేవైసి) కోసం ఆధార్ నంబరు, ఓటీపీ (ఓటీపీ) తో పాటు వీడియో కన్ఫర్మేషన్ మరియు ఫేస్ టు ఫేస్ వెరిఫికేషన్ పద్ధతులను కూడా ఉపయోగించడానికి అనుమతి ఉంటుంది.

## వర్షాల వల్ల కలిగిన నష్టాలపై శాఖల వారీగా నివేదికలను త్వరగా సమర్పించండీ

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల కలిగిన నష్టాలపై శాఖల వారీగా నివేదికలు త్వరగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శనివారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయి తో కలసి భారీ వర్షాల కారణంగా జిల్లా వ్యాప్తంగా వాటిల్లిన నష్టాల మీద వరంగల్ జిల్లావ్యాప్తంగా, జిల్లాలోని జిడబ్ల్యూ ఎంసీ పరిధిలో వివిధ శాఖ ల వారీగా తయారు చేయాల్సిన నివేదికలు, తీసుకోవలిసిన చర్యల గురించి అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాల వల్ల జరిగిన నష్టం పై పూర్తిగా నష్టం జరిగిన, పాక్షికంగా నష్టం జరిగిన గృహాలు వివరాలు, జలమయమైన గృహాలు, కూలిపోయిన గుడిసెల నష్టం వివరాలను ప్రధానంగా వరంగల్ ఖిలా వరంగల్ నగరాల్లో ఇంటింటికి వెళ్లి నష్టం వివరాలు నమోదు చేసి సోమవారం నాటికి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.జిల్లావ్యాప్తంగా జరిగిన పంట నష్టం, మత్స్య సంపద నష్టం, లైవ్ స్టాక్ నష్టం, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్లు, జాతీయ రహదారుల, విద్యుత్ కు సంబంధించి పడిపోయిన కరెంట్ పోల్స్, ట్రాన్స్ఫార్మర్స్, జరిగిన విద్యుత్ లైన్లు వివరాలు, ప్రభుత్వ విద్యాసంస్థలు, పాఠశాలలో అంగన్వాడి భవనాలు, కమ్యూనిటీ హాల్స్ గ్రామపంచాయతీ భవనాలకు జరిగిన నష్టం, భారీ మధ్య చిన్న తరహా నీటి పారుదలకు జరిగిన నష్టం, మంచినీటి సరఫరా ట్యాంకులకు పైప్లైన్ లకు జరిగిన నష్టం వివరాలను ప్రభుత్వం నుండి నిర్దేశించిన ప్రొఫార్మాలు క్షేత్రస్థాయిలో ఫోటోలతో సహా సేకరించి త్వరితంగా సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.క్లౌడ్ బరస్ట్ నిత్యకృత్యమైనందున ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వానికి సమర్పించుటకు గాను జిల్లా, మండల స్థాయి తాత్కాలిక, శాశ్వత, చేపట్టే ఉపశమన చర్యలపై కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్ మాట్లాడుతూ వరంగల్ నగరం లో భారీ వర్షాలకు చేరడం వల్ల అనేక కాలనీలలోని గృహాలు జలమయ్యాయని, వాటి వివరాలతో పాటు నగరంలోని రహదారులు , నష్టం ఫిల్టర్ బెడ్లలో మోటార్లకు జరిగిన నష్టం కమ్యూనిటీ బావులు నీటి సరఫరా కు జరిగిన నష్టం వివరాలు కూడా అధికారులు సేకరించాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఆర్డీవోలు సుమ, ఉమారాణి సంబంధిత శాఖల తదితరులు పాల్గొన్నారు.

## కాశీబుగ్గ ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ,నవంబర్1(జై భీమ్ న్యూస్)**

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నాడు తొక్కిసలాట జరిగి 10 మంది మృతిచెందడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన బాధాకరం. కుటుంబసభ్యులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. మృతులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ.2లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50,000 చొప్పున పరిహారం అందజేస్తామని పీఎంఓ కార్యాలయం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సైతం ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాగా, తొక్కిసలాటలో పలువురు గాయపడటం, వీరిలో కొందరి పరిస్థితి తీవ్రంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

**కెనడా, ఫ్రాన్స్ ప్రతినిధులకు సిఎం వినతి**

**హైదరాబాద్,నవంబరు1(జై భీమ్ న్యూస్)**

తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్‌కు వివరించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్ , ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులెట్ జనరల్ మార్క్ లామీ బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మోద్ మిక్సా, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి...

**హైదరాబాద్,నవంబరు1(జై భీమ్ న్యూస్)..**

ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం రాష్ట్ర సచివాలయంలో సుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు సుదర్శన్ రెడ్డి. అలాగే, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## ప్రై- ప్రైమరీ విద్యార్థుల అవగాహన పర్యటన

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

పాత్ ఫైండర్ పాఠశాల ప్రీ-ప్రైమరీ విద్యార్థులు శనివారం సమాజంలో ముఖ్యమైన సేవలపై అవగాహన కలిగించడానికి ఒక విద్యా పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు సూపర్ మార్కెట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బ్యాంక్ మరియు పెట్రోల్ బంక్లను సందర్శించారు.సూపర్ మార్కెట్‌లో విద్యార్థులు నిత్యావసర వస్తువులు ఎలా కొనుగోలు చేస్తారు, బిల్లింగ్ ప్రక్రియ ఎలా జరుగుతుంది అనే విషయాలను నేర్చుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు, నర్సులు ప్రజలకు ఎలా సేవలు అందిస్తారో తెలుసుకున్నారు. బ్యాంకులో డబ్బును ఎలా ఆదా చేస్తారు, దాన్ని ఎలా భద్రపరుస్తారు అనే విషయాలను గమనించారు. చివరిగా పెట్రోల్ బంక్‌లో వాహనాలకు ఇంధనం ఎలా నింపుతారు, దాని ప్రాధాన్యత గురించి అవగాహన పొందారు.ఈ పర్యటన విద్యార్థుల్లో సామాజిక అవగాహనను పెంపొందించి, పాఠశాల పాఠ్యాంశాలను నిజజీవిత అనుభవాలతో అనుసంధానించేలా చేయడంలో సహాయపడింది అని ప్రిన్సిపాల్ సుభానోద్దీన్ వివరించారు విద్యార్థులు, ఉపాధ్యాయులు కవిత, హైమావతి, నాగశ్రీ లక్ష్మి లు ఉత్సాహంగా, ఆనందంగా పాల్గొన్నారు.



# తొక్కిసలాట ఘటనపై పవన్ దిగ్భ్రాంతి

**క్షతగాత్రుకలు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం**

**అమరావతి,నవంబర్1(జై భీమ్ న్యూస్):**

శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం దగ్గర చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కార్తీక మాసంలోని ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాట జరగడంతో తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను.. ఈ విషాదకర ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను.. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టం చేశాం.. సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి ప్రభుత్వం దిశానిర్దేశర చేసింది.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఉప ముఖ్యమంత్రి పవన్ హామీ ఇచ్చారు. ఇక, ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో చోటు చేసుకున్న విషాదకర ఘటనపై విచారణ చేపడుతామని పవన్ కళ్యాణ్ తెలిపారు. కార్తీక మాసంలో రాష్ట్రంలోని శైవ క్షేత్రాలతోపాటు, ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది.. క్యూ లైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచిస్తున్నాను.. మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలి.. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనాకు వచ్చినప్పుడు పోలీసు బందోబస్తుతో పాటు మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.

# పెట్రేగిపోతున్న కామాంధులు

**పారిశుద్యకార్మికురాలిపై అత్యాచారం**

**బాలికపై సామూహిక అత్యాచారం**

**హైదరాబాద్,నవంబర్ 1(జై భీమ్ న్యూస్):**

అత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. హైదరాబాద్ నగరంలోని బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య కార్మికురాలిపై అత్యాచారానికి పాల్పడ్డాడో కామాంధుడు. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన ఒకరోజు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రతీరోజు లాగే బాధితురాలు తన విధులను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ఉన్నట్టుండి ఓ వ్యక్తి ఆమెను బలవంతం చేశాడు. ఎర్రగడ్డ ఈఎస్ఐ ఆసుపత్రి సమీపంలోని ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై కార్మికురాలిపై రాజు అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దారుణ ఘటనపై బాధిత మహిళ బోరబండ పోలీసులను ఆశ్రయించింది. వెంటనే కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు రాజును అదుపులోకి తీసుకున్నారు. మద్యం మత్తులో రాజు.. పారిశుద్ధ్య కార్మికురాలిపై అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. నిందితుడు మోడల్ కాలనీలో ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నట్టు సమచారం. ఇదిలావుంటే ఖమ్మం జిల్లా  కొణిజర్ల మండలంలో దారుణం జరిగింది. బాలిక (13)పై సామూహిక అత్యాచార ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన ముగ్గురు అత్యాచారానికి పాల్పడ్డారు. శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఓ బాలుడు వచ్చి 'నీ తమ్ముడు కింద పడిపోయాడు' అని బాలికకు మాయమాటలు చెప్పి ఓ ఇంటి వద్దకు తీసుకెళ్లాడు. ఆ తర్వాత ఇద్దరు బాలురతో కలిసి ఓ యువకుడు.. బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. బాలిక తల్లిదండ్రులు పని మీద హైదరాబాద్ వెళ్లగా, ఇంట్లో ఉన్న నానమ్మ, తాతయ్య బయటకు వెళ్లారు. బాలిక తల్లి.. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితులపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారికోసం గాలిస్తున్నామని అన్నారు.

# ఎన్డీఏవి విభజన రాజకీయాలు

**సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లింపు**

**ఎన్నికల ప్రచారంలో ప్రియాంక విమర్శలు**



**పాట్నా,నవంబర్ 1(జై భీమ్ న్యూస్):**

ఎన్నికల్లో గెలిచేందుకు ఎన్డీయే సర్కారు విభజన రాజకీయాలకు పాల్పడుతోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. నకిలీ జాతీయవాదాన్ని ప్రచారం చేస్తోందని విమర్శించారు. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేకపోవడంతోనే.. ఓట్ల చోరీకి పాల్పడుతోందని భాజపాపై మండిపడ్డారు. ఓట్ల తొలగింపు అనేది హక్కుల ఉల్లంఘనతో సమానమని పేర్కొన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెగుసరాయ్‌లో తన తొలి ప్రచార సభలో ఈమేరకు ప్రసంగించారు.  దేశాభివృద్ధికి బిహార్ ఎంతో దోహదపడిందని,  రాష్టాభివృద్ధి విషయంలో మాత్రం వెనుకబడిపోయిందన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీలను భాజపా నేతలు విమర్శిస్తున్నారు. నిరుద్యోగం, వలసల వంటి అసలైన సమస్యలను పట్టించుకోవడం లేదు. విభజన రాజకీయాలు చేస్తున్నారు. అయినప్పటికీ.. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేకపోయారు. అందుకే ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. ఎన్డీయే వాగ్దానాలు చూసి మోసపోవద్దని ఓటర్లకు సూచించారు. బిహార్‌లో డబుల్ ఇంజిన్ సర్కారు లేదని, ప్రతిదీ దిల్లీ నుంచి నియంత్రిస్తారని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఎన్డీయే పాలనలో ప్రైవేటీకరణ పెద్దఎత్తున జరుగుతోందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ కొందరికి అప్పగించారని ఆరోపించారు. అంతకుముందు పట్నా విమానాశ్రయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి (ఎఔఆఎం ౧౧÷÷తిజీనిఇ।) విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భాజపా  కోటి ఉద్యోగాల హామీపై స్పందిస్తూ.. ఇన్నేళ్ల పాలనలో ఏం చేసిందని ప్రశ్నించారు.

# శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఘోరం

మొదటి పేజీ తరువాయి



సొంతంగా పండా కుటుంబం పదేళ్ల క్రితం 12 ఎకరాల భూమిలో ఈ కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈరోజు కార్తీకమాసంలో వచ్చే ఏకదశి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో రెయిలింగ్ ఊడిపోయివడంతో కిందపడ్డారు. దీంతో పిల్లలతో సహా తొమ్మిది మంది చనిపోయారు. ఆలయం దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. సుమారు 25 మంది గాయపడినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులను వై.చిన్నమ్మ, ఆర్.విజయ, ఎం.నేలమ్మ, డి.రాజేశ్వరి, సీహెచ్ పశోధామిగా గుర్తించారు. మరికొందరి వివరాలు తెలియాల్సి ఉంది.శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. 'ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించా లని అధికారులను ఆదేశించాను. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించా ల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరాను' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించిన ఆయన.. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన తనను బాగా కలచివేసింది.. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. ఈ తొక్కిసలాటలో గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయ తొక్కిలాట దుర్ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందచేయాలని అధికారులకు ఆదేశం.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలగా అండగా ఉంటుందని హోం మంత్రి అనిత హామీ ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని  కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన కలచివేసింది. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి మేలైన సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించాననని అన్నారు. ఆలయ తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నాలుగేళ్ల క్రితం ఈ ఆలయ నిర్మాణాన్ని ధర్మకర్త హరిముకుంద్‌పండా ప్రారంభించారు. 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. సుమారు రూ.20 కోట్లతో దీనిని నిర్మించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు ప్రారంభమయ్యాయి. ప్రతి శనివారం ఈ ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తారు.

# బాధిత కుటుంబానికి చెక్కు అందించిన గంటా

**విశాఖపట్టణం,నవంబర్ 1(జై భీమ్ న్యూస్):**

బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మద్ది పంచాయతీ తుని పొలం గ్రామానికి చెందిన కాళ్ల ధనశ్రీ గత నెల 30న పల్లి గెడ్డలో గల్లంతై మృతి చెందారు. శనివారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ప్రభుత్వం తరఫున రూ.4 లక్షల పరిహారం చెక్కును మృతురాలి తల్లిదండ్రులు శ్రీను, దుర్గలకు అందజేశారు. వారికి  ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా స్థానికులు గ్రామంలో దీర్ఘకాలికంగా ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె ఆనందరావు, సీఐ సీహెచ్ శ్రీదర్, మండల తెదేపా అధ్యక్షుడు కె.రమణ, స్థానిక నాయకులు కె.నరేష్ కుమార్, కె.సత్యనారాయణ, మొకర అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో అమెజాన్ చేస్తున్న (మోసాలపై) విచారణలుజరుగుతున్నాయి

**(హైదరాబాద్ జై భీమ్  న్యూస్)**




భారతదేశంలో అమెజాన్ (మరియు ఫ్లిప్‌కార్ట్)పై ప్రధానంగా రెండు రకాల విచారణలు జరుగుతున్నాయి: అంటీ-ట్రస్ట్ (పోటీ నియమాల ఉల్లంఘన) ఫ్ డి ఐ (విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి) ఉల్లంఘనలు.ఇవి 2020 నుండి కొనసాగుతున్నాయి. 2024 నుండి తీవ్రతరం అయ్యాయి. ప్రస్తుతం సుప్రీంకోర్టు దగ్గర ఉన్నాయి.1 అంటీ-ట్రస్ట్ విచారణ అంటే?  సీసీఐ - కాంపిటీషన్ కమిషన్ అఫ్ ఇండియా అనేది అక్రమ వ్యాపార పద్ధతుల పై విచారణ చేసే సంస్థ. దీని ప్రకారం అమెజాన్ తన ప్లాట్‌ఫామ్‌లో కొంతమంది "ప్రిఫర్డ్ సెల్లర్లు"కు ప్రాధాన్యత ఇస్తూ, వారి ప్రొడక్టులను సెర్చ్ రిజల్ట్స్‌లో పైకి తీసుకొస్తూ, ధరలు, ఇన్వెంటరీ మరియు ప్రమోషన్లపై పూర్తి నియంత్రణ చూపుతుందని ఆరోపణ. దీని వల్ల చిన్న అమ్మకం దారులు మరియు అటువంటి వస్తువుల ఇతర పోటీదారులకు హాని కలిగిస్తుంది. అలాగే, సామ్‌సంగ్, వివో వంటి ఫోన్ కంపెనీలతో కలసి కుట్రపూరిత ఎక్స్‌క్లూసివ్ లాంచ్‌లు చేస్తుందని కూడా ఆరోపణలు ఉన్నాయి.సీసీఐ డైరెక్టర్ జనరల్ ఇన్వెస్టిగేషన్ (డి జి ఐ) పూర్తి చేసి 2024 ఆగస్టులో 1,000ం పేజీల రిపోర్ట్ విడుదల చేసి, అమెజాన్‌ను దోషిగా తేల్చింది. దీనికి ప్రతిస్పందనగా సీసీఐ విచారణను ఆపమని అమెజాన్ మరియు ఆరోపణలు ఎదుర్కొంటున్న అమ్మకం దారులు  వివిధ హైకోర్టుల్లో 24 కేసులు దాఖలు చేసారు.ఈ కేసులను ఏకీకృతం చేసి విచారణ  వేగవంతం చేయమని సీసీఐ సుప్రీంకోర్టుని డిసెంబర్ 2024లో కోరింది. విచారణ సుప్రీంకోర్టు లో సా...గుతూ..నే ఉంది. చిన్న వ్యాపారుల సంఘం (సి ఏ ఐ టీ) అమెజాన్ ఆపరేషన్లు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశాయి. భారత ఫ్ డి ఐ నియమాల ప్రకారం, విదేశీ %వ%-కామర్స్ కంపెనీలు బి2సి (డైరెక్ట్ రిటైల్) చేయకూడదు, మార్కెట్‌ప్లేస్ మాత్రమే నడపాలి. కానీ అమెజాన్ ప్రిఫర్డ్ సెల్లర్ల ద్వారా ఇన్వెంటరీని కంట్రోల్ చేసి, ఫ్ డి ఐ నిబంధనలు  ఉల్లంఘిస్తుందని ఆరోపణ. దీనివల్ల చిన్న రిటైలర్లకు అన్యాయం జరుగుతోంది. దీనిపై ఈడి విచారణ చేస్తోంది,  2024 నవంబర్‌లో అమెజాన్ మరియు ఫ్లిప్‌కార్ట్ సెల్లర్ల ఆఫీసులపై రైడ్స్ నిర్వహించింది, డాక్యుమెంట్లు సీజ్ చేసింది. సీసీఐ మరియు ఈడి విచారణలు చివరి దశకు చేరుకున్నాయి. ఈ విచారణలు ఆపడానికి అమెజాన్ భారత్ లో భారీ ఎత్తున రహస్య లాబీయింగ్ కి పాల్పడింది అని రాయిటర్స్ వార్తా సంస్థ వార్త రాసింది.అన్నట్లుగా ఇక్కడో అప్రస్తుత సంగతి చెప్పాలి...వాషింగ్టన్ పోస్ట్ (వాపో) యజమాని అమెజాన్ యజమాని ఒక్కరే. అతడే జెఫ్ బెజోస్.తమ కంపనీ విచారణల నిలిపివేతకు ఎంతగా ప్రయత్నిస్తున్నా ఎటువంటి సానుకూల సూచనలు రావడం లేదు అనే అక్కసుతో మోడీ పై మరియు ప్రభుత్వం పై వత్తిడి తెచ్చేందుకు తమ వాషింగ్ టన్ పేపర్లో "తప్పుడు"(నెగటివ్) వ్యాసాలు రాయించిందా అనే ఆరోపణలువినిపిస్తున్నాయి.ఎందుకంటే, సుప్రీంకోర్టు ఆరోపణలు నిర్ధారిస్తే అమెజాన్ కంపనీ వేలకోట్ల రు.లు పెనాల్టీగా కట్టవలసి ఉంటుందని చెపుతున్నారు.

# సాయితేజ ఘటనపై విద్యార్థులు, బంధువుల ఆందోళన

**బాధ్యులపై తక్షణ చర్యలకు డిమాండ్**

**విశాఖపట్టణం,నవంబర్ 1(జై భీమ్ న్యూస్):**

విశాఖ సమతా డిగ్రీ కాలేజ్ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. విద్యార్థి సాయితేజ మృతిపై కాలేజీ యాజమాన్యం ఇప్పటివరకు స్పందించకపోవడంతో కుటుంబసభ్యులు, విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలేజీ గేట్లు, పోలీసులను తోసుకుంటూ లోపలకి వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులకు మృతుడు సాయితేజ కుటుంబసభ్యులకు మధ్య తోపులాట, వాగ్వాదం జరిగింది. నిందితులను శిక్షించి తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబసభ్యులు డిమాండ్ చేశారు. ఆందోళనకు దిగిన వారిని శాంతింప చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఎట్టకేలకు వారిని ధర్నా విరమించేందుకు ఒప్పించారు. ధర్నా అనంతరం ఈ ఘటనపై ద్వారక ఏసీపీ అన్నెపు నరసింహ స్పందించారు. బాధితులు కేసును నిస్పక్షపాతంగా దర్యాప్తు చేయమన్నారని, వారి డిమాండ్స్‌ను కాలేజ్ యాజమాన్యం పరిశీలించిందని తెలిపారు. ప్రస్తుతం ఈ కేసు డిజిటల్ ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని పేర్కొన్నారు. అటు సైబర్ క్రైమ్, ఉమెన్ సెల్ లోతైన విచారణ చేస్తున్నాయని వెల్లడించారు. ఇది చాలా సెన్సిటివ్ కేసు అని,  ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపామని చెప్పారు. సెన్సిటివ్ కేసు కాబట్టి ఎవరి మీదా నిందలు వేయలేమన్నారు. ఆరోపణలను ఎదుర్కొంటున్న ఇద్దరు మహిళా సిబ్బందిని కాలేజ్ యాజమాన్యం తాత్కాలికంగా విధుల నుంచి తొలగించిందని వెల్లడించారు. కేసుకు సంబంధించిన తదుపరి విచారణ వివరాలు ఎప్పటికప్పుడు కుటుంబసభ్యులకి అందజేస్తామని ఏసీపీ అన్నెపు నరసింహ స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. సాయితేజ అనే విద్యార్థి సమతా డిగ్రీ కాలేజీలో బీఎస్సీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. అయితే, పరీక్షల సమయంలో ఓ మహిళా లెక్చరర్ తనను ఇబ్బంది పెడుతుందని, మార్కులు కావాలనే సరిగా వేయడం లేదని, రికార్డులు పదే పదే రాయిస్తున్నారని తల్లిదండ్రులకు సాయితేజ తెలిపాడు. తనను వేధిస్తున్న లెక్చరర్.. రికార్డులపై సంతకాలు చేయడం లేదని, మీరు వెళ్లి సంతకాలు పెట్టించుకుని రావాలని తల్లిదండ్రులకు చెప్పి పంపించాడు. కుమారుడు సాయితేజ చెప్పినట్టుగానే తల్లిదండ్రులు లెక్చరర్ ఇంటికి వెళ్లి సంతాలు చేయించుకుని ఇంటికి వచ్చారు. అయితే, ఇంటికి వచ్చిన వారికి చివరికి కడుపుకోత మిగిలింది. సాయితేజ ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. దీంతో బాధిత తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు ఆందోళన చేపట్టారు. మహిళా లెక్చరర్ పదే పదే మేసెజ్‌లు పెట్టి వేధించడంతోనే సాయితేజ ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలేజీ యాజమాన్యం విద్యార్థి సాయితేజ ఘటనపై స్పందించాలని, వేధించిన లెక్చరర్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

జై భీమ్ POWER OF PEOPLE తెలుగు దినపత్రిక Jai Bheem

## సల్మాన్‌తో దిల్‌రాజ్ మూవీ?

టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు మరోసారి భారీ స్థాయిలో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌తో పాటు దిల్ రాజు డ్రీమ్స్ అనే కొత్త విభాగం ద్వారా యంగ్ టాలెంట్‌కి అవకాశాలు కల్పిస్తూ బిజీగా ఉన్నారు. ఇటీవల 'గేమ్ ఛేంజర్' ,'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన దిల్ రాజు, ఇప్పుడు మరోసారి ప్యాన్-ఇండియా స్థాయిలో ప్రాజెక్ట్‌లు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే టాలీవుడ్‌లో పలు బడా హీరోలతో సినిమాలు తెరకెక్కించే ప్రణాళికలో ఉన్న ఆయన, ఈసారి బాలీవుడ్ వైపు దృష్టి సారించారు. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్‌తో భారీ చిత్రాన్ని నిర్మించేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు టాలీవుడ్ టాప్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించనున్నారని వినికిడి. వీరిద్దరి కాంబినేషన్‌లో క్లాస్ టచ్‌తో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ రూపుదిద్దుకోనుందని టాక్. ఇప్పటికే సల్మాన్ ఖాన్ స్క్రిప్ట్‌ను విని గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, షూటింగ్ వచ్చే ఏడాది ప్రారంభం కానుందని సమాచారం. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటుల ఎంపిక, టెక్నీషియన్ల వివరాలు త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు. ఇక సల్మాన్ రెమ్యునరేషన్ విషయానికి వస్తే .. ఈసారి లాభాల్లో వాటా తీసుకోవడానికి అంగీకరించారని వార్తలు వస్తున్నాయి. దిల్ రాజు ఈ ప్రాజెక్ట్‌ను భారీ బడ్జెట్‌తో నిర్మించాలనుకుంటున్నారని, సినిమాని ప్యాన్-ఇండియా లెవెల్‌లో విడుదల చేయాలనే లక్ష్యంతో ఉన్నారని టాక్. గతంలో 'హిట్', 'జెర్సీ' వంటి సక్సెస్‌ఫుల్ రీమేక్‌లతో బాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న దిల్ రాజు, ఇప్పుడు సల్మాన్ ఖాన్‌తో కలిసి మళ్లీ బాలీవుడ్ మార్కెట్‌లో తన ముద్ర వేయడానికి రెడీ అవుతున్నారు.






## పెద్ది మూవీలో జాన్వీ లుక్స్ అదుర్స్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగు తోంది. ప్రస్తుతం శ్రీలంకలో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి కథానాయికగా నటిస్తున్న బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో జాన్వీ అచ్చియమ్మాఅనే పాత్రలో కనిపించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో జాన్వీ క్రికెట్ కామెంటేటర్‌గా కనిపించనుంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా వచ్చే మార్చి 27న విడుదల కానుంది. ' ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, దివ్యేందు శర్మ, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నుంచి తొలి పాట వినిపించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఈ నెల 8న రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న ఏఆర్ రెహమాన్ లైవ్ కాన్సెర్ట్‌లోనే ఈ చిత్ర తొలి గీతాన్ని వినిపిచేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు దర్శకుడు బుచ్చిబాబు సామాజిక మాధ్యమాల వేదికగా సంకేతాలు అందించారు. ఆటలతో ముడిపడి ఉన్న బలమైన భావోద్వేగాలు నిండిన కథతో ఈ సినిమా ముస్తాబవుతోంది. దీనికి రెహమాన్ సంగీతమందిస్తుండగా.. రత్నవేలు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో రామ్ చరణ్‌తో పాటు కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

# కథ పాతదే అయినా..జాతర కొత్తది



### అభిమానులకు రవితేజ మాస్ జాతర

ఖాకీ కథలు రవితేజకు బాగా అచ్చొచ్చిన జానర్. 'క్రాక్', 'పవర్', 'విక్రమార్కుడు'.. ఇలా ఆయన కెరీర్‌లో పోలీస్ కథలతో కొట్టిన హిట్లు అనేకం. ఇప్పుడాయన 'మాస్ జాతర' కోసం రైల్వే పోలీస్‌గా మారారు. లక్ష్మణ్ భేరి (రవితేజ) నిజాయితీ గల రైల్వే పోలీస్. తన కళ్ల ఎదురుగా అన్యాయం జరిగితే.. అది తన పరిధిలోనిది కాకున్నా దాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుని మరీ న్యాయం చేసే ప్రయత్నం చేస్తుంటాడు. ఈ క్రమంలోనే వరంగల్‌లో పని చేసే సమయంలో ఓ మంత్రి కొడుక్కి తనదైన శైలిలో బుద్ధి చెప్తాడు. ఆ తర్వాత తను అల్లూరి జిల్లాలోని అడవివరం రైల్వే స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ అవుతాడు. కొండల మధ్య ఉండే గిరిజన ప్రాంతాన్ని శివుడు (నవీన్ చంద్ర) శాసిస్తుంటాడు. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లోని రైతులతో శీలావతి రకం గంజాయిని పండించి.. దాన్ని కోల్‌కతాకు స్మగ్లింగ్ చేస్తుంటాడు. లక్ష్మణ్ ఆ ఊర్లోకి అడుగు పెట్టడంతోనే శివుడికి ఎదురు వెళ్లడం మొదలు పెడతాడు. జిల్లా ఎస్పీ నుంచి మొదలు.. మొత్తం రాజకీయ వ్యవస్థ అండగా ఉన్న శివుడ్ని ఓ మామూలు రైల్వే ఎస్సై ఎలా అడ్డుకున్నాడు? అతని గంజాయి సామ్రాజ్యాన్ని ఎలా కూలదోశాడు?ఈ కథలో తులసి (శ్రీలీల), హనుమాన్ భేరి (రాజేంద్ర ప్రసాద్)ల పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటి? అన్నది మిగిలిన కథ.కొత్త దర్శకులు అగ్రతారలతో జట్టు కట్టారంటే చాలు సినీప్రియుల్లో, అభిమానుల్లో ఓ నూతనోత్సాహం కనిపిస్తుంటుంది. తమ అభిమాన కథానాయకుడ్ని ఎంత కొత్తగా తెరపై చూపిస్తారు..? అతనితో ఎలాంటి వినూత్నమైన కథ చెప్పిస్తారనే ఆసక్తి అందరిలోనూ కనిపిస్తుంటుంది. ఈ అంచనాల్ని దృష్టిలో పెట్టుకునే దర్శకుడు భాను భోగవరపు దీంట్లో రవితేజ పాత్రను వింటేజ్ ఎనర్జీతో పవర్‌ఫుల్‌గా తెరపై ఆవిష్కరించారు. రవితేజ నుంచి కోరుకునే ఎంటర్‌టైన్‌మెంట్, మాస్ యాక్షన్ అంశాల్ని మేళవిస్తూనే ఆయన ఒకప్పటి బెంచ్ మార్క్ హిట్స్‌ను గుర్తు చేసుకునేలా కొన్ని హైమూమెంట్స్‌ను అందించే ప్రయత్నం చేశారు. అయితే కథలో కొత్తదనం కనిపించలేదు. రవితేజ ఇప్పటికే ఇలాంటి రొటీన్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చాలా చేసేశాడు కదా అని ప్రేక్షకుడికి అనిపిస్తుంది. రవితేజలోని హైఎనర్జీని రుచి చూపిస్తూ మంచి యాక్షన్ సీక్వెన్స్‌తో ఆయన పాత్రను తెరకు పరిచయం చేసిన తీరు ఆకట్టుకుంటుంది. ఆ వెంటనే తన కుటుంబ నేపథ్యాన్ని.. తాతతో ఉన్న అనుబంధాన్ని.. పెళ్లి కాకపోవడానికి వెనకున్న కారణాల్ని ఫన్నీగా చూపించే ప్రయత్నం చేశారు. శివుడిగా నవీన్‌చంద్ర విలనిజాన్ని.. తన గంజాయి స్మగ్లింగ్ దందాను పరిచయం చేస్తూ కథలో సంఘర్షణకు బీజం వేసిన విధానం ఫర్వాలేదనిపిస్తుంది. హీరో అడవివరంకి ట్రాన్స్‌ఫర్ అవడం.. అక్కడ తనకు శివుడి గ్యాంగ్‌కు మధ్య జరిగే చిన్నపాటి గొడవలతో కథ కాస్త వేగం పుంజుకుంటుంది. శివుడు గంజాయి స్మగ్లింగ్ కోసం రైల్వేని ఉపయోగించుకోవాలని నిర్ణయించుకోవడం.. దాన్ని అడ్డుకునేందుకు హీరో రంగంలోకి దిగడంతో అసలు కథ మొదలవుతుంది. ఈ క్రమంలో ఊరి ప్రజలతో హీరో చేసే యాక్షన్ సీక్వెన్స్ థ్రిల్ పంచుతుంది. హీరోని చంపేందుకు శివుడి మామ రంగంలోకి దిగడం.. ఈ క్రమంలో అడవిలో వాళ్ల మధ్య వచ్చే ఫైట్ సీక్వెన్స్ రోమాంచితంగా ఉంటుంది. శివుడి ఇంటికొచ్చి హీరో చేసే విధ్వంసం కూడా థ్రిల్ పంచుతుంది. ప్రీ క్లైమాక్స్‌లో రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్‌గా హనుమాన్ భేరి పాత్రలో రాజేంద్రప్రసాద్ చేసే యాక్షన్ హంగామా అలరిస్తుంది. ఈ సినిమాని పూర్తిగా రవితేజ తన భుజాలపై మోశారు. వింటేజ్ స్టైల్, శ్వాగ్, ఎనర్జీతో లక్ష్మణ్ భేరిగా తెరపై ఆయన చేసిన సందడి.. ÷ట్స్, పాటల్లో చూపించిన హుషారు.. తనదైన కామెడీ టైమింగ్.. అన్నీ ప్రేక్షకుల్ని అలరిస్తాయి. శ్రీలీల రవితేజతో కలిసి ఆమె వేసిన హుషారైన స్టెప్పులు మెప్పిస్తాయి. అభిమానులు మెచ్చేలా రవితేజను ఎనర్జిటిక్‌గా చూపించడంలో సఫలమయ్యారు.




ఈ నెలాఖరున 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రంతో థియేటర్లలో సందడి చేయనున్నారు కథానాయకుడు రామ్ పోతినేని. ఆయన.. భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన ఈ సినిమాని పి. మహేశ్‌బాబు తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఉపేంద్ర కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రంలోని చిన్ని గుండెలో అంటూ సాగే మెలోడీ గీతాన్ని శుక్రవారం విడుదల చేశారు. ఈ పాటకు వివేక్ - మెర్విన్ స్వరాలు సమకూర్చగా.. కృష్ణకాంత్ సాహిత్యమందించారు. మెర్విన్ సోలమన్, సత్య యామిని ఆలపించారు. ఈ పాటలో రామ్ - భాగ్యశ్రీల కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. వినూత్నమైన రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబైన ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. దీన్ని ఈ నెల 28న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే దానికి ఒకరోజు ముందుగానే ఈ నెల 27న తెరపైకి తీసుకొచ్చేందుకు నిర్మాతలు నిర్ణయించినట్లు సమాచారం. త్వరలో దీనిపై స్పష్టత రానుంది.